## మేడ్చల్ మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు

**మేడ్చల్, నవంబర్ 30. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి ఉదయం నుంచే ప్రజలు తరలిరా వడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మద్యాహ్నం వరకు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మద్యాహ్నం కాస్త మంద కొడిగా సాగిన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం వేళ పుంజుకుంది. పోలింగ్ కేంద్రాల వద్ద నాయకుల, ఓటర్లతో సందడి నెలకొంది. అధికారులు పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగిన ఈ ఎన్నికల్లో సాయంత్రం వరకు 56 శాతం ఓటింగ్ నమోదు కాగా రాత్రి పొద్దుపోయే వరకు పోలింగ్ కొనసాగింది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు గురువారం మద్యాహ్నం మొరాయిం చడంతో ఎన్నికల ప్రక్రియ కాసేపు నిలిచిపోయింది. ఈ విషయం అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఆక్కడి సర్పంచ్ సుజాత కిషన్ ఆరోపించడం గమనార్హం.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మొయినాబాద్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**మొయినాబాద్, నవంబర్ 30 ప్రభాతవార్త:** చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం పరిధిలోని మొయినాబాద్ మండలంలో గురువారం నాడు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. మండలంలోని 65 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగగా, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పోలింగ్ మందకొడిగా జరిగినా ఆ తర్వాత ఓటర్ల తాకిడి పెరిగింది. ఓటర్లు సాయంత్రం 5 గంటల వరకు బారులు తీరి నిలుచున్నారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లు అందరికి ఎంత సమయమైనా ఓటు వేసేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో సాయంత్రం 7 గంటల వరకు చాలా బూత్‌ల వద్ద పోలింగ్ కొనసాగింది. హిమయాత్‌నగర్, కనకమామిడి, అమ్డాపూర్, పెద్ద మంగళారం గ్రామాల్లో పోలింగ్ సరళి ఆలస్యంగా సాగింది. బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, నాగిరెడ్డి గూడ, బాకారం, ఆమ్డాపూర్., మొయినాబాద్, కనకమామిడి, పెద్ద మంగళారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ పరిస్థితిని తెలుసుకున్నారు.

# జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



అంతాయిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు



ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, కుటుంబ సభ్యులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 30, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు గురువారం ప్రశాంతంగ జరిగాయి. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగ 49.25శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 54.62శాతం పోలింగ్ నమోదు జరిగింది. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46.8శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియో జకవర్గంలో 52.8శాతం మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 42.6శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవక్గంలో 46.2శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 28,19,298మంది ఓటర్లు ఉండగ వీరిలో జిల్లా వ్యాప్తంగ 49.25శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగ జరిగినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కొనసాగిన పోలింగ్ పరిస్థితితులను, ఓటింగ్ సరళిని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వాగార్గ్, అమన్‌మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్‌లు పరిశీలించటం జరిగింది.

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని అంతాయిపల్లిలోని ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 171వ పోలింగ్ కేంద్రంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తన ఓటు హక్కును గురువారం ఉదయం వినియోగించుకున్నారు. ఆ తరువాత తూంకుంట మున్సిపాల్టీలోని ప్రాధమిక పాఠశాలలో ఉన్న 169 పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి పోలింగ్ సరళిని పోలింగ్ కేంద్రాల వివరాలను వసతులను అధికారులను కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకున్నారు.

### తాండూరులో ప్రశాంతంగా పోలింగ్

**తాండూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తాండూరు నియోజకవర్గంలో మొత్తం 23 రూట్లలో 269 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగింది. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తన కుమారుడు రినీష్‌రెడ్డి, కూతురు మనిషారెడ్డిలతో కలిసి వచ్చి ఓటు వేశారు. జెడ్పి చైర్‌పర్సన్ సునితారెడ్డి యాలాల మండలంలో ఓటు వేశారు. అదేవిదంగా తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి బషీరాబాద్ మండలంలోని ఇందర్‌చెడ్ గ్రామంలో భార్య ఆర్తీరెడ్డి, తల్లి ప్రమోదినిరెడ్డి, తండ్రి విఠల్‌రెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాలలో ఓటు వేశారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పట్టణంలోని గొల్లచెరువు ప్రాతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఓటు వేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు, ప్రజలు

### ఇబ్రహీంపట్నంలో..

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కీలక ఘట్టం ముగిసింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అసెంబ్లీలో పోలింగ్ ప్రశాతంగా ముగిశాయి. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తన సొంత గ్రామం ఎలిమినేడులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన తోర్రూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిపిఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య తన స్వగ్రామమైన చెన్నారెడ్డి గూడలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఎస్పి అభ్యర్థి గొరిగె మల్లేష్ తన స్వగ్రామం నోములలో, బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఇంజాపూర్‌లో తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మాడ్గులలో ప్రశాతంగా ముగిసిన ఎన్నికలు

**మాడ్గుల,నవంబర్30,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో సాదారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలంలో అప్పారెడ్డిపల్లిలోని 222 బూత్‌తో మూడు గంటల పాటు ఈవియం మొరయించినట్లు అధికారులు తెలిపారు.అనంతరం అధికారులు సరిజేసి ఎన్నికలను సజవుగా నడిపించారు.ఉదయం మందకొండిగా సాగినా మధ్యనం ముందుకు సాగింది.సాయంత్రం 5గంటల వరకుకల్వకుర్తి నియోజకవర్గంలో 64.05శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని అవురుపల్లి, నల్లవారిపల్లి,మాడ్గుల,బ్రాహ్మణపల్లి, ఇర్విన్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి,బిఆర్‌ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్‌యాదవ్‌లు ఎన్నికల సరళిని పరిశిలించారు.

### మర్పల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**మర్పల్లి నవంబర్ 30 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలో గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 40 శాతం పోలింగ్ కాగా సాయంత్రంవరకు 73 శాతం పోలింగ్ జరిగింది, మర్పల్లి మండలంలో మొత్తం 44,287 ఓటర్లు ఉండగా,16467 మహిళ ఓటర్లు, 15733 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియేగించుకున్నారు. మొత్తం 44287 యోటర్లకు గాను 32,201 మంది ఓటు వినియే గించుకున్నారు. టిఆర్‌యస్ అభ్యర్థి మెతుకు ఆనంద్, కాంగ్రెస్ అభ్యర్థి, జి.ప్రసాద్ కుమార్,బిజేపి అభ్యర్థి నవీన్‌కు మార్‌లు మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.జి. ప్రసాద్‌కుమార్ తమ ఓటును మర్పల్లిలో వినియేగించుకున్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :**

షాబాద్ మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 46,609 మంది ఓటర్లు ఉండగా 63.90 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అందులో యువత ఓటు హక్కును ఎక్కువగా వినియోగించుకున్నారు. తిర్మలాపూర్, రేగడిదోస్వాడ, పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నాయకుల మద్య చిన్నచిన్న తగాదాలు ఏర్పడగా పోలీసులు వారిని సముదాయించి పంపించి పోలింగ్ సజావుగా జరిగే విధంగా చూశారు. షాబాద్ ఎన్నికల అధికారి చిన్నప్పలనాయుడు షాబాద్, పోతుగల్ పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ఎన్నికల సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల సమస్యత్మాక గ్రామాలపై ప్రత్యేక బందోబస్తు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ చర్యలు తీసుకున్నాడు. కుమ్మరిగూడ, షాబాద్ పోలింగ్ సెంటర్‌లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్, రుద్రారం, దేవునిగడ్డ గ్రామాల్లో పోలింగ్ సెంటర్‌లను పరిశీలించిన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం, షాబాద్, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో పోలింగ్ సెంటర్‌లను ఎమ్మెల్యే కాలె యాదయ్య పరిశీలించారు.



తాండూరులో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి



తాండూరు పట్టణంలో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి పామెన భీంభరత్ మండల పరిధిలోని కుమ్మరిగూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### కొత్తూర్‌లో..

**కొత్తూర్, నవంబర్ 30, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంవ్యాప్తంగా మొదలైన అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తును తేల్చారు. విజయం ఎవరిదో 3వ తేది వరకు వేచి చూడాలి. కొత్తూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని 27పోలింగ్ బూత్‌లలో ఎన్నికల సాఫీగా సాగాయి. పోలింగ్ కేంద్రాలను ఉదయం 5:30గంటల నుండి ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్ డాంగే, శంషాబాద్ డీసీపీ కె.నారాయణరెడ్డి సందర్శించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత మహిళలు ఓటు హక్కును ప్రతి ఒక్కరు వెలిగించుకోవాలని అది మానవ ధర్మమని సందేశించారు. బుధవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేసి మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్ మొదలు పెట్టారు. ఈరోజు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. కొన్ని కారణాల వల్ల కొన్ని పోలింగ్ బూత్‌లో సాయంత్రం 6:30 అవుతున్న కూడా ఇంకా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 5గంటల లోపు పోలింగ్ బూత్‌లో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. సాయంత్రం 6:30గంటల వరకు కొత్తూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని బూత్‌లో 78శాతం ఓటింగ్ శాతం నమోదైంది. మరింత ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పాలమూర్ విష ్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కుమారుడు రవీందర్ యాదవ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



రుద్రారంలో ఎన్నికల కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం



కుమ్మరిగూడలో ఓటువేసిన కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్

## అందరి చూపు డిసెంబర్ 3వ తేదీ వైపు



కందుకూరు మండలంలో ఓట్లు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

**కందుకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:** గురువారం శాసనసభకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అభ్యర్థుల భవిష్యత్తు వి వి ప్యాట్‌లలో నిక్షిప్తమైనాయి. మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీల పరిదిలలో 51040 మంది ఓటర్లు ఉండగా 61 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఉదయం ఏజెంట్‌ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించన సిబ్బంది 7 గంటలకు సాదారణ పోలింగును ప్రారంబించారు. అక్కడక్కడ పోలింగ్ సిబ్బంది నిర్వాకం వలన ఇవిఎంలలో సమస్యలు తలెత్తి పోలింగ్‌లో జాప్యం జరిగింది. ఓటు వేయడానికి స్తానికంగా ఉండే ప్రజలే కాకుండా, హైద్రాబాద్ తోపాటు వేరువేరు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు స్వంత గ్రామాలకు ఉత్సాహంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఓటుహక్కును పూర్తిస్తాయిలో గౌరవిస్తు అన్ని వయస్సులవారు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. శాసనసభ ఎన్నికలైనా పోలింగ్ కేంద్రాలవద్ద ప్రజల సందడి చూస్తేస్తానిక సంస్థలకు జరిగే ఎన్నికల మాదిరి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడం జరిగింది. ఓటు వేయడం అనేది తమ బాద్యత అన్న విదంగా ప్రజలు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం గ్రామాలలో పోలింగ్ శాతాన్ని పెంచింది. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో కందుకూరు, మహేశ్వరం మండలాలు గ్రామీన మండలాలు కాగ బాలాపూరు, సరూర్‌నగర్ మండలాలు పట్టన ప్రాంతాల పరిదిలోకి వస్తాయి. నియోజకవర్గం మొత్తంగా పోలింగ్ శాతం 53.14 ఉండగా, కందుకూరు మండలంలో 80 శాతం పోలింగ్ ఉన్నట్లు తెలుస్తుంది. అధికారికంగా రావలసిఉంది

### రాజ్యాంగం కల్పించిన ఓటును వినియోగించడం బాధ్యతగా గుర్తిచాలి

**జెడ్పి చేర్పర్సన్ అనితారెడ్డి**

సరస్వతిగూడ గ్రామంలో ఓటేసిన జెడ్పి చేర్పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి, కొత్తగూడ గ్రామంలొ ఓటువేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ చేర్పర్సన్ అనితా హరినాద్‌రెడ్డి మండల పరిదిలోని సరస్వతిగూడ గ్రామంలోని బూత్ నెంబర్ 511 లొ మద్యాహ్నం 12 గంటల సమయంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతు ప్రజా స్వామ్యదేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు ఎంతో విలువైనదన్నారు. 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ అవకాశాన్ని ప్రజలు భాద్యతగా గుర్తించాలని మంచి పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటు వినియోగంలో గ్రామాలలోని ప్రజలు భాద్యతగా ఉంటారని పట్టన ప్రాంతాలలో అలా జరగడం లేదన్నారు. ఇకనైనా ప్రతి వ్యక్తి తమ ఓటు విలువను గుర్తించాలని కోరారు. అదేవిదంగా జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క జర్సింహ్మారెడ్డి తన స్వగ్రామం కొత్తగూడలో కుటుంబసమేతంగా కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పిఎసిఎస్ వైస్ చేర్మెన్ డి విజయేందర్‌రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

**చిన్నపాటి చెదురుమదురు ఘటనలు.. జిల్లాలో 69.79 శాతం పోలింగ్ నమోదు**

**-ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి**

**వికారాబాద్,నవంబర్ 30, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. చిన్నపాటి చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ సవ్యంగా సాగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్‌లో 18 సంవత్సరాలు నిండిన యువత మొదలు..పండు ముసలి వరకు ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి సైతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూతులో ఓటు వేసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, ఆయన కూతురు అనన్యతో కలిసి మర్పల్లి మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని మిగతా నియోజకవర్గాల్లో సైతం ఆయా పార్టీల అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**-జిల్లాలో 69.79 శాతం పోలింగ్ నమోదు..**

ఉదయం 7 గంటలకే పోలింగ్ అధికారులు పోలింగ్‌ను ప్రారంభించారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు 7.87 శాతం పోలింగ్ నమోదు కాగా, 11 గంటలకు 20.94 శాతం, 1 గంటలకు 44.85 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 57.62 శాతం, సాయంత్రం 5 గంటలకు 69.79 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పరిగి నియోజకవర్గంలో 69.34 శాతం, వికారాబాద్ నియోజకవర్గంలో 68.1 శాతం, తాండూరు నియోజకవర్గంలో 71.2 శాతం, కోడంగల్ 70.5 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అత్యధికంగా తాండూరు నియోజకవర్గంలో పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు ఆకాశ్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి, ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ లు పరిశీలించారు.

**-పట్టణంలో చెదురు మదురు ఘటనలు...**

వికారాబాద్ పట్టణంలో చిన్న పాటి చెదురు మదురు ఘటనలు నెలకొన్నాయి. బీటీఎస్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు మద్య చిన్నపాటి గొడవ జరిగింది. వెంటనే స్థానిక పోలీసులు సంఘటనను పరిశీలించి ఇరువురిని చెదరొట్టి గొడవ సద్దుమణిగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సంఘటనా స్థలానికి చేరుకుని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వారు ఓటమి భయంతోనే ధౌర్జన్యానికి దిగుతున్నారని, బీఆర్ఎస్ శ్రేణులు ఎలాంటి ఆవేశాలకు లోను కారాదని పిలుపునిచ్చారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు శాంతించారు. ఏదిఏమైన వికారాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.



ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు



మర్పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, ఆయన కూతురు అనన్య



జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి





కౌకుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో మంత్రి సబితారెడ్డి, కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి,కోడలు లక్ష్మీ ప్రవంతిలతో కలిసి ఓటు వెశారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగ్‌ను పరిశీలించిన అనంతరం కౌకుంట్లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

(చేవెళ్ళ-ప్రభాతవార్త)



నవాబ్‌పెట్ మండలం చించల్‌పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చేవెళ్ల ఎమ్మెల్యే, చేవెళ్ల బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య, నవాబ్‌పేట్ జడ్‌పిటిసి కాలే జయమ్మతో పాటు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.ప్రజాస్వామ్య బద్దంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే, చేవెళ్ల బిఆర్‌ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య ఓటర్లకు సూచించారు.

(చేవెళ్ళ-ప్రభాతవార్త)

### పోచారం మున్సిపల్, ఘట్‌కేసర్ మండలంలోని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 30, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాలు, పోచారం మున్సిపాల్టిలో ప్రధానంగా ఓటింగ్ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యన సాగింది. బీజేపీ అభ్యర్థికి నామమాత్రంగానే ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తన ఓటు హక్కును తన స్వంత గ్రామంలోని అవుశాపూర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటువేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యర్థులకు కేటాయించిన గుర్తుకు ఓటువేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు. కొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు హోరహోరి ప్రచారం నిర్వహించారు. మండలంలోని ప్రతాప సింగారంలో ఓంటింగ్ పర్యవేక్షణను మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా పర్యవేక్షించారు.తమ స్వంత గ్రామంలో వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నోజిగూడలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్యన ఘర్షణ వాతావరణం నెలకొనగా పోలీసులు ఆయా పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, కాచవాని సింగారం, కొర్రెముల, ప్రతాప సింగారం గ్రామాల్లో ఓటర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు పోలింగ్ బూత్‌ల వద్ద క్యూలైన్లో నిల్చొని ఓంటింగ్‌లో పాల్గొన్నారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలకు తావీవ్వకుండా ప్రశాంతంగా ఓటర్లు ఓంటింగ్‌లో పాల్గొన్నారు. ఆయా పార్టీల నేతలు పోలీంగ్ జరుగుతున్న తీరును గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షించారు.

### పెద్దేముల్ మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**పెద్దేముల్, నవంబరు 30, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కడ కూడా గొడవలు జరగకుండా చెదురు ముదురు సంఘటనలు మినహ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది, ఎక్కడ కూడ ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మండలంలోని గిర్మాపూర్‌లో బ్యాలెట్ బాక్స్(ఈవిఎం)ను ఉల్టా పల్టా అమర్చారు. మొత్తము 424 ఓట్లకు గాను మద్యాహ్నం వరకు 247 ఓట్లు పోలయ్యాయి, అధికారులు బ్యాలెట్ బాక్సును ఉల్టా పల్టా అమర్చడంతో గమనించిన ఓటర్లు ఆందోళనకు దిగారు.




ఓటువేసిన అసదుద్దీన్ ఓవైసీ, రాజేష్‌కుమార్ దంపతులు

## పాతబస్తీలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

**చార్మినార్‌లో 41.45,బహదూర్‌పురలో 39.11**

**యాకుత్‌పురలో 27.87 శాతం పోలింగ్**

**చార్మినార్, నవంబరు 30 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో గురువారం జరిగిన ఎన్నికలపోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చార్మినార్ నియోజకవర్గంలో 41.45,బహదూర్ పుర నియోజకవర్గంలో 39.11.,యాకుత్‌పుర నియోజకవర్గంలో 27.87 శాతం పోలింగ్ గురువారం సాయంత్రం ఐదు గంటలకు అయ్యిందని ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ పాత నగరంలో జరిగింది. పాతబస్తీలో ఒకటి రెండు సంఘటనలు మినహా ఎటువంటి సంఘటనలు జరగకపోవటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో తక్కువ శాతం ఓటింగ్ పోలింగ్ జరిగింది ప్రజలు ఇండ్ల నుంచి వచ్చి ఓటును వేయటానికి అంతగా ఆసక్తి చూపలేదు. ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ తన ఓటు హక్కును రాజేంద్రనగర్ నియోజకవర్గం శాస్త్రిపురం డివిజన్ పరిధిలోని సెయింట్ ఫయాజ్ హైస్కూల్‌లో వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా పాతబస్తీలోని చార్మినార్‌తో పాటు పలు ప్రాంతాలలో పర్యటించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పులిపాటి రాజేష్ కుమార్ దంపతులు దూద్‌బౌలిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కాంగ్రెస్ నాయకులు కె.ప్రభాకర్‌రెడ్డి చార్‌కమాన్‌లో, కన్నయ్యలాల్ కిషన్‌బాగ్‌లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

### ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు పరస్పర దాడులు

**రెండు వర్గాలపై పోలీసు కేసులు నమోదు**

చార్మినార్ నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా కబూతర్‌ఖానాలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఆవరణలో ఎంఐఎం,కాంగ్రెస్ నాయకులు పరస్పర దాడులకు పాల్పడ్డారు. పోలింగ్‌కు అవాంతరం కలిగించినందుకు ఎంఐఎం,కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఆరుగురు వ్యక్తులపై 160,506,171సి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ తెలిపారు. కిషనబాగ్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎంఐఎం కార్పొరేటర్ హుస్సేన్ పాషాపై 488,188,131 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ సిఐ అనిల్ కుమార్ తెలిపారు.

### ముందు మందకొడి.. చివర ముమ్మర పోలింగ్

**ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి:**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలల్లో చివరి రెండుగంటల్లో మాత్రమే ముమ్మరంగా పోలింగ్ జరిగింది. పటిష్టమైన బందోబస్తు మధ్య ఏడుగంటలకు ప్రారంభమై తొమ్మిదిగంటలకు తొమ్మిది శాతం మాత్రమే పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం 2గంటల వరకు 30శాతం పోలింగ్ జరిగింది. చివరి రెండు గంటల తరువాత జరిగిన పోలింగ్ అటు తరువాత సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. గోషామహల్ నియోజకవర్గంలో 47శాతం మాత్రమే ఓటింగ్ జరగడంతో ఉత్కఠ నెలకొంది. ఎన్నికల సందర్భంగా పాతబస్తీలో మొత్తం అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. షాపులు,వ్యాపార సంస్థలు,హోటళ్లతోపాటు తొపుడు బండ్లపై నిర్వహించే అమ్మకాలను సైతం మూసివేయడంతో బోసి పోయింది. జన సంచారం పూర్తిగా తగ్గిపోయింది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో నిల్చున్న ఓటర్లను పోలింగ్ అనుమతించడంతో కొన్ని కేంద్రాల్లో రాత్రి 6గంటల వరకు కొనసాగింది. గోషామహల్,బహదూర్‌పురా,యాకుత్‌పురా, చార్మినార్,చంద్రాయణగుట్ట నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి నెలకొంది. మొదటిసారిగా ఎన్నికల కమిషన్ ఓటర్లకు ఓటర్‌స్లీప్‌లు పంచి వేయడంతో మరికొందరికి ఓటర్‌స్లీప్‌లు రాకపోవడంతో ఓటు వేయలేకపోయినట్లు ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలను ఎన్నికల ముగిసినంతరం ఎన్నికల అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లోని ఈఎంవీలను ప్రత్యేక భద్రత ద్వారా కోఠి ఉమెన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. చార్మినార్ నియోజక వర్గానికి చెందిన ఈవీఎంలను భారీపోలీసు భద్రత మధ్య నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని కమలానెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించారు. చంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను కూడా భారీ పోలీసుల మధ్య స్ట్రాంగ్ రూమ్స్‌లకు తరలించారు.

### భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ఎన్నికలు

**బేగంబజార్, నవంబర్ 30 ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగింది. గురువారం జరిగిన ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థులు చెందిన నాయకులు, కార్యకర్తలను తమ ఏజెంట్లను నియ మించుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద భారీపోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజలు కూడా ఉదయంనుంచే తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్‌బూత్‌ల వద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌లకు రెండు వందల మీటర్ల దూరంగా ఆయా పార్టీలకు చెందిన టేబుల్‌లను వేసుకుని ఓటర్‌స్లీప్‌లు రానివారికి స్లీప్‌లను ఇవ్వడం కనిపించింది. నియోజకవర్గంలోని బేగంబజార్, దూల్‌పేట్, గోషామహల్, సుల్తాన్‌బజార్, దత్తాత్రేయ నగర్, గన్‌ఫౌండ్రి, జాంబాగ్ డివిజన్‌లలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీలకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం కనిపించింది. పోటాపోటీగా పోలింగ్ జరిగింది. గోషామహల్ నియోజకవర్గంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన 105 బూత్‌లో స్వతంత్ర్య అభ్యర్థికి, బిజెపి ఏజెంట్‌కు వాగ్వివాదం జరిగింది. కాగా జాంబాగ్ డివిజన్ పరిధిలోని అజంతా గేట్ వద్ద బూత్ నెంబర్ 25 ఈవిఎంఅరగంట నుండి మొరాయిస్తున్నదని, ఓటర్ల ఆందోళనతో వెనుదిరిగిన వెళ్లిన ఓటర్లు, మధ్యాహ్నం తరువాత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకుగాను భారీఎత్తున్న పోలీసు బలగాలను మోహరింపచేశారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాట్లు చేశారు. గోషామహల్ ఏసిపి కె.వెంకట్‌రెడ్డి, షాహినాయత్ గంజ్,మంగళ్‌హాట్, పోలీస్‌స్టేషన్ల పరుధులోని ఇన్‌స్పెక్టర్లు రవీందర్, రవికుమార్ అదనపు బలగాలతో బందోబస్తును ఏర్పాటుచేశారు. సుల్తాన్‌బజార్ ఏసిపి గంగిరెడ్డి, అబిడ్స్ ఏసిపి చంద్రశేఖర్‌ల ఆద్వర్యంలో అబిడ్స్,బేగంబ జార్, సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్లు కె.ముత్తు, సంతోషం, శంకర్, టి.నర్సింహరాజు, అదనపు బలగాలతో బందోబస్తును చేపట్టారు. అదనపు బలగాలతో పాటు పారా మిలటరీ పోలీసు బలగాలను బందోబస్తుకు వినియోగించి ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకుగాను కృషి చేశారు.

**బూత్‌లలో వెబ్ క్యాస్టింగ్...**

పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు కెమెరాల ద్వారా చిత్రకరణ జరిగింది. ఈ విడియో చిత్రీకరణతో పోలింగ్ కేంద్రంలో జరిగే విషయాలను తిరిగి చూడడానికి ఆస్కారం కలిగించారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.

**నన్ ఆఫ్ ఎబౌ(వ్యతిరేక ఓటు)...**

ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పోటి చేసే అభ్యర్థులు,వారి గుర్తులతో పాటు నన్‌ఆఫ్ ఎబౌ(వ్యతిరేటఓటు) అనే మరోబటన్ ఉంటుందన్నారు. ఓటర్లు పోటి చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ నచ్చకపోతే నన్‌ఆఫ్ ఎబౌ బటన్‌ను నొక్కవచ్చానన్నారు.

### వెల్దుర్తి మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**వెల్దుర్తి, నవంబర్30 ప్రభాతవార్త:** మండలంలో గురువారం ఉదయం 7 గంటలకు ప్రారం భమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సమయానికి చేరుకొని వారి వారి ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. కాగా కొందరి ఓటర్ల పేర్లు రాకపోవడంతో యువకులు ఇబ్బందులు పడ్డారు. అలాగే 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులను వీల్ చైర్‌ల ద్వారా విద్యార్థులు పోలింగ్ కేంద్రంలోకి తీసుకొచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా అదనపు ఎస్పీ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ పోలింగ్ కేంద్రాలన పరిశీలించారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మురళీ

# శేరిలింగంపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**నియోజకవర్గంలో దాదాపు 49శాతం పోలింగ్ నమోదు**

**గచ్చిబౌలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా పేరుగాంచిన హైటెక్ నియోజకవర్గం శేరిలింగంపల్లిలో అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో దేశంలోనే అత్యధికంగా 7.32లక్షల మంది ఓటర్లు ఉండగా, గురువారం 638 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 49శాతం పోలింగ్ నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే శేరిలింగంపల్లిలో ఓటింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అసెంబ్లీ ఎన్నికలుముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిచంగా, సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ స్టేషన్‌లో ఉన్న ఓటర్లకు పోలింగ్ సమయం ముగిసిన తరువాత సైతం ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైన వెంటనే రాయదుర్గం బూత్ నెంబరు 8లో ఈవిఎం మోరాయించడంతో ఈ బూత్‌లో అర్థగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. గచ్చిబౌలిలోని బూత్ నెంబరు 409లో ఈవిఎం మెరాయించడంతో ఈ బూత్‌లో రెండు గంటల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. నియోజకవర్గంలో పోలింగ్ కోసం దాదాపు 4,500మంది సిబ్బంది పనిచేయగా, 2500మంది పోలీసు సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ సెంటర్ల బాట పట్టడంతో పోలింగ్ ప్రారంభమైన రెండు గంటల్లోనే 8శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉదయం 11 గంటల వరకు శేరిలింగంపల్లిలో 21.05శాతం, మధ్యాహ్నం 1గంట వరకు 28.03శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల వరకు 31.05శాతం, మధ్యాహ్నం 3.30 సమయానికి 38.35శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం పోలింగ్ స్టేషన్లకు పోటెత్తిన ఓటర్లు, మధ్యాహ్నం తగ్గుముఖం పట్టడంతో పోలింగ్ శాతం మందగించింది. తిరిగి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మరోసారి పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు బారులు తీరడంతో పోలింగ్ సమయం ముగిసే 5 గంటల వరకు పలు పోలింగ్ స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సాయంత్రం 5గంటల లోపు పోలింగ్ స్టేషన్ లోపల ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. పలు పోలింగ్ స్టేషన్లలో సాయంత్రం 6 గంటల వరకు క్యూలైన్ కనిపించింది. ఈ దఫా ఉదయం 11గంటల వరకు ఉన్న పోలింగ్




ఓటు హక్కు వినియోగించుకున్న
బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్

సరళిని గమనించిన విశ్లేషకులు శేరిలింగంపల్లిలో పోలింగ్ 60శాతాన్ని మించుతుందని అంచనా వేశారు. కానీ ప్రతిసారి మాదిరిగానే ఈ దఫా ఎన్నికల్లో సైతం తక్కువ పోలింగ్ నమోదు కావడం విశేషం. మియాపూర్, హఫీజ్‌పేట్, రాయదుర్గం, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, నల్లగండ్ల తదితర ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లు ఓటర్లతో కిక్కిరిసిపోగా, మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు ఓటింగ్ మీద అంతగా అసక్తి చూపలేదు.

**ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు...**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ వివేకానందనగర్ పోలింగ్ స్టేషన్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ నల్లగండ్లలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి శేరిలింగంపల్లి అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్‌తో కలిసి మజీద్‌బండలో తన ఓటు వేశారు. బిఎస్‌పి అభ్యర్థి ఒంగూరు శ్రీనివాస్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి కొండాపూర్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరితో పాటు పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**తక్కువ పోలింగ్ పట్ల అభ్యర్థుల్లో ఆందోళన...**

దేశంలోనే అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గంలో అత్యల్పంగా ఓటింగ్ నమోదు కావడం పట్ల ప్రధానంగా పోటీలో నిలిచిన అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. ఈ దఫా ఎన్నికల పోలింగ్‌పై భారీ ఎత్తున అవగాహన కల్పించడంతో నియోజకవర్గంలో పోలింగ్ 60శాతం చేరుకుంటుందని అంచనా వేశారు. కానీ గురువారం జరిగిన ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఓటింగ్ దాదాపుగా 50శాతం వద్దే ఆగిపోవడంతో ఎన్నికల్లో పోటీపడిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. నియోజకవర్గంలో ప్రాంతాల వారిగా పోలైన ఓటింగ్ శాతాన్ని రిశీలిస్తున్న అభ్యర్థులు తమ గెలుపు,ఓటములపై అంచనాకు వస్తున్నారు. కాగా ఈ దఫా అత్యధిక ఓట్లు ఉన్న ఓ సమాజికవర్గం ఓటర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పోలింగ్ మీద ఆసక్తి చూపకపోవడంతోనే తక్కువ పోలింగ్ నమోదైందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



ఓటు వేసేందుకు శేరిలింగంపల్లి పోలింగ్ స్టేషన్లలో బారులు తీరిన ఓటర్లు



తండ్రి, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్‌తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి అభ్యర్థి రవికుమార్‌యాదవ్

## ఉప్పల్ నియోజకవర్గంలో 51.35 శాతం పోలింగ్ నమోదు

**గత ఏడాది 51.54.. ఈ ఏడాది 51.35 శాతం ఓటింగ్**

**ఉప్పల్, నవంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 51.35 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, తహసీల్దార్ వెంకటనరసింహారెడ్డిలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం ఎన్నికల్లో ప్రస్తుతం మొత్తం 510187 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 265493 పురుషులు, 244657 మంది మహిళలు, 37 మంది ఇతరులు ఉన్నారు. వీరిలో దివ్యాంగులు 2358 మంది ఉన్నారు. ఇదిలా ఉండగా ఉదయం 7 గంటల నుంచి గంటన్నర పాటు చాలా ప్రాంతాల్లో మందకోడిగా ఓటింగ్ సాగింది. పలు చోట్ల ఓటింగ్ యంత్రాలు మెరాయించడం, ఓటు వేసేందుకు పలువురు అసక్తి చూపకపోవడంతో ఓటింగ్ శాతం భారీగా పడిపోయింది. దీనికి తోడు కొన్ని చోట్ల ఓట్లు గల్లంతు కావడంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి వెనుతిరిగి వెళ్లిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 51.54 శాతం పోలింగ్ నమోదు కాగా గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు 46.2 శాతం మాత్రమే పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి బేతి సుభాష్‌రెడ్డికి మొత్తం 1,17,281 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి తూళ్ల వీరేందర్‌గౌడ్‌కు 69049 ఓట్ల వచ్చాయి. ఇక మూడో స్థానంలో నిలిచిన బిజెపి అభ్యర్థి ఎనీ వీఎస్ఎస్ ప్రభాకర్‌కు 26176 ఓట్లు మాత్రమే వచ్చాయి. అప్పట్లో బేతి సుభాష్‌రెడ్డి మొత్తం 48232 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పడిపోవడంతో అభ్యర్థుల విజయవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో గురువారం జరిగిన ఎన్నికల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినా కేవలం 51.35 శాతం మాత్రమే ఓటు పోల్ కావడం గమన్హారం. సాయంత్రం ఐదు గంటల వరకు 46.2 శాతం ఓటింగ్ నమోదు కాగా మొత్తం ఓటింగ్ 51.35 శాతం అయినట్లు అధికారులు తెలిపారు.

### ఓటెత్తిన ఉత్తేజం

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్30 ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు రెట్టింపు ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకొని భారీ పోలింగ్ శాతాన్ని నమోదు చేశారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో గతంలో కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. చలి తీవ్రత ఉన్నప్ప టికీ ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. చిన్న చిన్న ఈవీఎం మొరాయింపుల లాంటి సంఘటనలు మినహా రెండు జిల్లాల్లోనూ పోలింగ్ ప్రశాం తంగా కొనసాగింది. పోలింగ్ సమయం 5 గంటల వరకు దాదాపు అన్ని అనియోజకవర్గాల్లో ఓటర్లు బారులు తీరడం తో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రెండు జిల్లాల్లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటల నుంచి గంట గంటకు పోలింగ్ సరళి పెరుగుతూనే వచ్చింది. అధికారులు, వివిధ ప్రజా సంఘా లు ఓటు హక్కు విలువను తెలియజేస్తూ ప్రజల్లో చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి. చలి తీవ్రత ఉన్నప్పటికీ ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం 5 గంటల వరకు దాదాపు అన్ని అనియోజకవర్గాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

### వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలన

**మెదక్ రూరల్, నవంబర్30 ప్రభాతవార్త:**

సాధారణ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వా రా చూడడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా కేంద్రంలో వెబ్ కాస్టింగ్ మానిటర్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌ల నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా అధికారులతో కలిసి పరిశీలిస్తూ అవసరమైచోట్ల పోలింగ్ సరళి గురించి అక్కడ అందు బాటులో ఉన్న పోలింగ్ సిబ్బంది పలు సూచనలు చేశారు. పోలిం గ్ కేంద్రాల్లో వృద్ధులకు, వికలాంగులకు సరైన ఏర్పాట్లు సరైన ఏర్పాట్లు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏవైనా సమస్యాత్మకం గా ఉన్న గ్రామాల్లో బూత్‌లను పోలీసు నిఘా, బందోబస్తు చర్యలు గురించి పోలీసు హెడ్‌క్వార్టర్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ అక్కడ ఉన్న పోలింగ్ సిబ్బందికి అనుసంధానం చేశారు. ఉదయం 7 గంటల నుండే పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఓటర్లను, ఎన్నికల సరళి గురించి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి అంబదాస్ రాజేశ్వర్‌ను తెలుసుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ రాజర్షిషా**

సాధారణ ఎన్నికల్లో భాగంగా హవేళిఘనపూర్ మండలం ఔరంగా బాద్ తండా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 211లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**మెదక్ రూరల్‌లో ఎస్పీ**

**మెదక్ రూరల్, నవంబర్30 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను, క్యూ లైన్లను పరిశీలించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌లో నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పో లీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు చేస్తూ వెంట వెంట నే కంట్రోల్ రూమ్ నుండి సూచనలు జారీ చేశారు. మెదక్ పట్ట ణంలోని బాలికల కళాశాలలు, మండల పరిధిలోని పాతూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సం దర్శించి పోలీసు సిబ్బందికి భద్రత దృష్ట్యా పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్తులోని పోలీసులకు మార్గదర్శకాలు చేస్తూ జిల్లా వ్యాప్తంగా పలు పోలింగ్ స్టేషన్లను, పోలింగ్ సరళి గురించి సూచనలు చేశారు.

### జిల్లాలో ప్రశాంతంగా శాసన సభ ఎన్నికలు

**సంగారెడ్డి మున్సి పాలిటి, నవంబరు 30, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గురువారం శాసన సభ ఎన్నికలు 5 నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మండకోడిగా సాగిన పోలింగ్ 10 గంటల తరువాత ఊపందుకుంది. జిల్లా వ్యాప్తంగా 13లక్షల 93వేల 711 మంది ఓటర్ల కొరకు ఏర్పా టు చేసిన 1609 పోలింగ్ కేంద్రాలలో 73.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డి అసెంబ్లి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సంగారెడ్డిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకు న్నారు. సదాశివపేటలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులిమామిడి రాజు, బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌లు తమ ఓటును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు తీసుకున్న చర్యలు ఫలించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్‌రేట్ కార్యాలయం, ఎలక్షన్ కంట్రోల్ రూంల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులు ఎన్నికల పోలింగ్‌ను పర్యవేక్షించారు.

## పాతబస్తీలో ఎంఐఎం, ఎంబిటి నాయకులపై కేసులు నమోదు

**చార్మినార్, నవంబరు 30 ప్రభాతవార్త :** పాతబస్తీలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన పలువురు ఎంఐఎం,ఎంబిటి నాయకులపై రెయిన్ బజార్,భవానీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వరరావు కథనం ప్రకారం......గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా యాకుత్‌పుర నియోజకవర్గం ఎన్నికల నియమావళిని పాటించనందుకు ఎంఐఎం నాయకులు యాసర్ అరాఫత్‌పై భవానీనగర్ పోలీసులు 188,171 సి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అదే విధంగా యాకుత్‌పుర నియోజకవర్గం ఎంబిటి అభ్యర్థి అమ్జాదుల్లాఖాన్‌పై రెయిన్‌బజార్,భవానీనగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశామని ఆయన తెలియజేశారు. ఇండో అంబాసీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో రెండవ సారి ఓటు వేయటానికి ప్రయత్నించిన ముగ్గురు మహిళలపై భవానీనగర్ పోలీసులు కేసులు నమోదు చేయటం జరిగిందని ఏసిపి వెంకటేశ్వరరావు వెల్లడించారు.

### కాంగ్రెస్ అభ్యర్థిపై మజ్లిస్ కార్యకర్తల దాడి

**పోలీసులకు ఫిర్యాదు**

**సైదాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీవన్‌యార్ జంగ్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వెళ్తున్న మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై మజ్లిస్ కార్యకర్తలు దాడి చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ జీవన్‌యార్ జంగ్ కాలనీలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వెళ్తుండగా అదే సమయంలో మజ్లిస్ అభ్యర్థి బలాల కూడా అక్కడకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై మజ్లిస్ కార్యకర్తలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే అక్కడే ఉన్న సైదాబాద్ పోలీసులు లాఠీ ఛార్జి చేసి అందరిని అక్కడ నుంచి పంపించి వేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా తనపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ షేక్ అక్బర్ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### సంకీర్ణ ఫలితాలు వస్తే బిఆర్ఎస్‌తో కలిసి పనిచేయం

**గజ్వేల్, నవంబర్ 30(ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్‌కు రాష్ట్రంలో ప్రజలు వ్యతిరేకంగా తీర్పును ఇవ్వబోతున్నారని గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలుపు తథ్యమన్నారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్ళు కష్ట పడి నాకోసం పనిచేసినవారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్‌లో 2021లో మద్యా నికి, డబ్బులకు తట్టుకొని ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా అక్కడి ప్రజలు గెలిపించారని, అదే తీరుగా ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారన్నారు. నీవులేని హుజూరాబాద్ మేము చూడలేమని ప్రజలు ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపికి 25 నుండి 30 సీట్లు వస్తాయని, సంకీర్ణం ప్రభుత్వం వస్తే బిఆర్ఎస్‌తో కలిసి పనిచేయమని కరాఖండిగా చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అండదండలు ఉంటేనే శ్రీరామరక్ష అని, ఏదిఏమైనా నా అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలు మాత్రమే అన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్

- మణికొండ మున్సిపాలిటీలో లాఠీచార్జి చేసిన పోలీసులు
- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 44.3 శాతం జరిగిన పోలింగ్
- నువ్వా-నేనా అన్నట్లు తలపడ్డ బిఆర్ఎస్-బిజెపి అభ్యర్థులు

**నార్సింగి, నవంబర్ 30 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మణికొండ మున్సిపాలిటీలో రెండు పార్టీల కార్యకర్తలు తోసుకోవడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇతర అన్ని ప్రాంతాలలో ప్రజలే స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 18.ఏళ్ల నిండి కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారితో పాటు 10.రోజుల బాలింతలు మొదలుకొని 90.ఏళ్ల వృద్ధులు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేశారు. వృద్ధులు, వికలాంగులు, బాలింతలను వాలంటీర్లు వీల్ ఛైర్లలో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓట్లు వేయించారు. కొన్ని కేంద్రాల వద్ద గంటల తరబడి బారులు తీరి నిలబడి ప్రజాస్వామ్యం తమకు కల్పించిన హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. గండిపేట, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల పరిధుల్లో అనుకున్న స్థాయిలో ఓటింగ్ శాతం పెరుగలేదు. మొత్తంమీద పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ముగియడంతో ఇటు అభ్యర్థులు, అటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్–బిజెపి పార్టీల మధ్యనే ప్రధాన పోటీ నడిచినట్లు రాజకీయ నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. గండిపేట్ మండలంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య పోటీ నడువగా, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల్లో బిఆర్ఎస్–బిజెపి మధ్య గట్టిపోటీ ఉన్నట్లు ప్రజల అభిప్రాయాలను బట్టి తెలుస్తుంది. మెజారిటీ ఎంతన్నది పక్కన పెడితే నాలుగోసారి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గెలువడం ఖాయమని సీనియర్ నేతలు మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సింహ, పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.రామకృష్ణారెడ్డిలు, బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు సురేష్‌గౌడ్లు, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రవీణ్ యాదవ్‌లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పోలింగ్ సరళిని గమనిస్తే బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయంగా కనిపిస్తుందని, మా ఓట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువగా పడడమే ఇందుకు కారణమని బిజెపి నాయకులు మల్లారెడ్డి, బిక్షపతియాదవ్, మహేష్‌యాదవ్, బీరప్పలు పేర్కొంటున్నారు. 44.3శాతం పోలింగ్ జరిగిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం పోలింగ్ అధికారులు తెలిపారు. 2018.లో 56.89శాతం పోలింగ్ జరుగగా ఈ సారి పోలింగ్ శాతం గణనీయంగా పడిపోయింది.



మైలార్‌దేవుపల్లిలో ఓటు వేసిన బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజల ఆశీర్వాదంతో నాలుగో సారి గెలుస్తున్న : ప్రకాశ్‌గౌడ్**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వరుసగా నాలుగోసారి గెలువబోతున్నానని బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించినం దుకు, మౌళిక వసతులను మెరుగు పరిచినందుకు నాకు పెద్ద ఎత్తున ఓట్లు వేశారని తెలిపారు. ప్రత్యర్థులు ఎన్ని రకాలుగా అసత్య ఆరోపణలు చేసినా, ప్రలోభాలకు గురి చేసిన ఈ ప్రాంత ప్రజలు నమ్మలేదని, నాపై పూర్తి విశ్వాసం ఉంచి ఓట్లు వేశారని, వారికి మరింత మెరుగైన సేవ చేసి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఓటింగ్ ప్రారంభమైన తరువాత గండిపేట్ మండలంలోని హైదర్షాకోట్, నార్సింగి, మణికొండ తదితర ప్రాంతాలలోని పలు పోలింగ్ కేంద్రాలను ప్రకాశ్‌గౌడ్ పరిశీలించిన తరువాత, విజయం నాదేనని ధీమా వ్యక్తం చేశారు.



గంధంగూడలో బారులు తీరి ఓట్లు వేస్తున్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు

**కాషాయం జెండా ఎగురడం ఖాయం : శ్రీనివాస్‌రెడ్డి**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఈ సారి నాపై విశ్వాసం ఉంచి కమలం గుర్తుపైనే ఓట్లు వేశారని, దీంతో తొలిసారి ఇక్కడ కాషాయం జెండా ఎగురడం ఖాయమని బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. 15.ఏళ్లుగా అవకాశం ఇచ్చినా ఇక్కడి ఎమ్మెల్యే ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని, దీంతో ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుతూ నాకు భారీగా ఓట్లు వేశారని పేర్కొన్నారు. రెండుమార్లు గ్రేటర్ హైదరాబాద్‌లో కార్పొరేటర్‌గా గెలిచానని, తొలిసారిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా గెలువబోతున్నందుకు సంతోషంగా ఉందని తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రచారం సమయంలో ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తానని, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి ఇబ్బందులు దూరం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# టెన్షన్‌లో అభ్యర్థులు..!

## తగ్గిన పోలింగ్ శాతంతో కలవరపాటు

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త**

అసెంబ్లీ సమరం ముగిసింది. ఇక ఫలితాలపైనే అందరికి ఉత్కంఠ పెరిగింది. తెల్లవారుజాము నుంచి కేడర్‌ను సమాయత్తం చేసుకుని ఓటర్లను పోలింగ్ బూత్‌లకు తరలించేందుకు అభ్యర్థులు, వారి అనుయాయులు ఆపసోపాలు పడ్డారన్నది నగ్నసత్యం. మధ్యాహ్నం వరకూ గ్రేటర్ పరిధి లోని నియోజకవర్గాల్లో 30 శాతానికి మించి ఓటింగ్ జరక్కపోవడంతో అభ్యర్థులను కలవర పాటుకు గురిచేసింది. నగరంలో ఉంటున్న ఓటర్లు తమ ఓటుహక్కును స్వస్థలాల్లో వినియోగించు కునేందుకు సొంతూళ్లకు తరలిపోయారు. దీనితో నగరంలో, శివారు ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద రద్దీ కొంతమేర తగ్గిందనే చెప్పాలి. ఏపార్టీ ఏమి వరాలిచ్చినా, ఏపార్టీ నగదు పురస్కారాలు జోరుగా ఇచ్చినప్పటికీ ఓటరు మహాశయుడికి మాత్రం తన మనసులోని ఆలోచన ప్రకారమే ఓట్లువేసాడని చెప్పాలి. ఇపుడు ప్రధాన పోటీ మొత్తంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలే అని చెపు తున్నా, ఏ అభ్యర్థి విజయం ఎటు ఉంటుందనే ఎవ్వరికీ చెప్పలేని అంశం. ముఖ్యంగా హైదరా బాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలు, మేడ్చల్ జిల్లాలోని 5 నియోజకవర్గాలు, రంగారెడ్డి జిల్లా పరిధిలోని 8 నియోజకవర్గపరిధిలోని పోలింగ్ శాతంచూస్తే అభ్యర్థులకు చెమటలు పడు తున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో 54.62 శాతం, మల్కాజ్‌గిరిలో 46.8 శాతం, కుత్బుల్లా పూర్‌లో 52.8 శాతం, కూకట్‌పల్లిలో 42.6 శాతం, ఉప్పల్ నియొజకవర్గంలో 46.2 శాతం మాత్రమే ఓట్లు నమోదయ్యాయి. ఇవన్నీ పోలింగ్ ముగిసేసమయం ఐదుగంటలనాటికి నమోదయిన పోలింగ్ శాతం కావడంతో అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగి పోయింది. పోలింగ్ శాతం పెరిగి ఉంటే సహజంగా అభ్యర్థులకు కొంత ధీమా ఉండేది. ఈసారి ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో ఉన్న వలస కార్మికులు, సెటిలర్లు తమ తమ సొం తూళ్లకు వెళ్లారు.

దీనితో ఇక్కడ ఓటుహక్కు ఉన్నా కొందరు తమ ఊరిలో కూడా కొనసా గించుకోవడంతో అటువంటి ఓటర్లే ఇపుడు అభ్య ర్థులకు తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు. వాస్త వానికి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ఓటర్లు కూడా ఓటుహక్కు వినియోగించుకోడానికి రావడంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు అన్నీ కిటకిటలాడాయి. ఈ నేపథ్యంలో పోలింగ్ భారీస్థాయిలోనే ఉం టుందని అందరూ ఊహించారు. అయితే అందరి ఊహలను తల్లకిందులుచేస్తూ పోలింగ్‌శాతం 55నుంచి 60కి మించలేదనే చెప్పాలి. గ్రేటర్ పరిధిలోని ముషీరాబాద్‌నియోజకవర్గంలో అయితే మరీ తక్కువగా నమోదయింది. 40.24శాతంగా చెపుతున్నారు. ఐదుగంటల తర్వాత పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ మంది నిలుచున్నా పోలింగ్ శాతం మహా అయితే 45 శాతానికి మించక పోవచ్చని పరిశీలకుల అంచనా. ఈ నేపథ్యంలో ఇపుడు నమోదయిన పోలింగ్ శాతం అధికార పక్షంపై నెలకొన్న వ్యతిరేకతా, లేక పోలింగ్‌పై నెలకొన్న నిర్వేదమా అన్నది రాజకీయ పార్టీలకు అంతుబట్టడంలేదు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, గ్రేటర్ సరిహద్దు నియోజకవర్గాల్లో కొంతమేర ఆశాజనకంగా పోలింగ్ జరిగినప్పటికీ నగరపరిధి లో నియోజకవర్గాల్లో మాత్రం అంతంతమాత్రం గానే పోలింగ్ శాతం నమోదుకావడం అభ్యర్థులు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తోంది. ఈనేపథ్యంలో ఓట్లలెక్కింపులో తమ భవిష్యత్తు ఎలా ఉంటుంద న్నది అభ్యర్థులకు అంతుబట్టని అంశంగా మారింది. వాస్తవానికి గ్రేటర్‌పరిధిలోనికి వచ్చే నియోజకవర్గాలు 24వరకూ ఉన్నాయి. వాటిలో అక్షరాస్యులే అధికంగా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో ఐటిరంగ నిపుణులు ఇంటికేపరిమితం అయ్యారని చెప్పాలి.

చెల్లింపు శెలవును ప్రకటించాలని ఎన్ని కల సంఘం ప్రకటించినప్పటికీ కూడా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడం మానుకున్నారు. కార్పొరేట్ సామ్రాజ్యం ఎక్కువ ఉండే నియోజక వర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గ్రేటర్‌పరిధిలో ప్రతి నియో జక వర్గంలోను ఐటి నిపుణులు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, సిబ్బంది అత్యధికంగా ఉన్నారు. వీరంతా కేవలం ఇళ్లకే పరిమితం అయ్యారని తెలుస్తోంది. ఎన్నికలపట్ల నిస్పృహాతో ఉన్నారా లేక ఏహ్యాభావంతో ఉన్నారో తెలీదు కానీ ఈసారి ఐటిరంగంనుంచి పోలింగ్‌లో పాల్గొన్న సంఖ్య నామమాత్రంగానే ఉందని చెప్పకతప్పదు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో తగ్గిన ఓట్ల శాతం

**కూకట్‌పల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో గురువారం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థుల విజయాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని నియో జకవర్గంలో దాదాపు 42.6 శాతం పోలింగ్ జరగడంతో ఉత్కంఠ నెలకొందని చెప్పవచ్చు. ఎన్నడూ లేనివిధంగా పోలింగ్ శాతం ఒక్కసారిగా తగ్గడంతో అభ్యర్థుల విజయాలపై పార్టీల కార్యకర్తలు ఎవరికీ వారే తమ అభ్యర్థి గెలుస్తారని ధీమాతో ఉన్నారు. ఇక్కడ పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌తో పాటు బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేమ్‌కుమార్ ప్రధానంగా పోటీ పడ్డారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో స్థానికంగా కెపిహెచ్‌బి కాలనీ, బాలాజీనగర్, కూకట్‌పల్లి, అల్లాపూర్ డివిజన్‌లో సెటిలర్లు ఎక్కువగా ఉన్నారు. పోటీ చేసిన ముగ్గురు అభ్యర్థుల్లో ఇద్దరు అభ్యర్థులు సెటిలర్లు కావడం మరొకరు సిట్టింగ్ ఎమ్మెల్యే కావడంతో ముగ్గురిలో ఎవరు గెలుస్తారనే విషయంపై తీవ్రమైన ఆసక్తి నెలకొంది. కూకట్‌పల్లి నియోజక వర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి కూకట్‌పల్లి అభివృద్ధి కోసం పాటుపడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు స్థానికుల ఓట్లతో పాటు స్థానికేతరులుమద్దతు తెలిపి ఓటువేసినట్లు తెలుస్తోంది. అయితే కమ్మ సామా జిక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్‌కు వారి వర్గంతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ఓట్లు, మైనార్టీ ఓట్లు తోడవడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తామనే ధీమాతో ఆ పార్టీ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కాపువర్గం నుండి జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన ప్రేమ్‌కుమార్‌కు స్థానికంగా ఎక్కువ సంఖ్యలో ఉన్న కాపు వర్గం ఓట్లతో పాటు బిజెపి ఓట్లు, నార్త్ ఓట్లు, యువత ఓట్ల ఆధారంగా ప్రేమ్‌కుమార్‌ను విజయం వరిస్తుందని ఆ పార్టీ శ్రేణులు బహిరంగంగా చెప్పు కుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కూకట్‌పల్లి నియో జకవర్గంలో ముందుగా అనుకున్న ప్రకారం త్రిముఖ పోటీ అనివార్యమైనట్లు తెలుస్తోంది.

# నగరంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**పలుచోట్ల ..చదరు మదురు ఘటనలు**
**మణికొండలో పోలింగ్ బూత్ వద్ద నేతల ఘర్షణ**
**పాతబస్తీలో కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడిపై ఎంఐఎం దాడి**

**హైదరాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. పలుచోట్ల చదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ అంతా సజావుగా సాగింది. పలుచోట్ల, కాంగ్రెస్, ఎంఐ ఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలమధ్య చిన్న చిన్న ఘర్షణలు జరిగాయి. అలాగే పలుచోట్ల ఓటర్లు సెల్‌ఫోన్ తీసుకున రావడం పోలింగ్ సిబ్బంది అభ్యంతరం చెప్పడం ఓటు వేయకుండా వెనక్కి వెళ్ళిపోయారు. అలాగే మణికొండ పోలింగ్ బూత్‌వద్ద విధ్వంసం జరిగింది. ఇరు పార్టీల నాయకులు మధ్య గొడవ జరడగంతో పోలింగ్ బూత్‌బయట ఉన్నకుర్చీలు, టేబుళ్లను ఎక్కడికక్కడ ధ్వంసం ఏశారు. దీంతో అక్కడ తీవ్ర పరిస్థితి నెలకొంది. పోలింగ్ బూత్‌సమీపం లో నేతలు డబ్బులు పంచుతున్నారంటూ స్థాని కులు ఆరోపించారు. దీంతో ఇరుపార్టీల నేతు గొడవకు దిగారు. ఈక్రమంలో నాయకుల మధ్య తోపులాట జరగగా ఒకరిపై ఒకరు దాడికి యత్నించారు. దీంతో నాయకులంతా కలిసి పోలింగ్ బూత్‌దగ్గర ఉన్న టేబుల్, కుర్చీలు ధ్వంసం చేశారు. పోలీసులు వారిని చెదరగొట్టినా వినకపోవడంతో వారిపై లాఠీ ఛార్జ్ చేశారు.



**పాతబస్తీలో కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడిపై ఎంఐఎం దాడి**

హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ నియో జకవర్గంలో పోలింగ్ సందర్భంగా గురువారం హైటెన్షన్ నెలకొంది. చార్మినార్ కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడిపై ఎంఐఎం శ్రేణులు దాడికి పాల్పడ్డారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా..ఆసుపత్రికి తరలించారు. రంగం లోకి దిగిన పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జ్‌చేసి ఇరుపార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. అనంతరం చార్మినార్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

**జ్వరంలో ఎన్నికల విధులకు.. సొమ్మసిల్లి పోయిన ప్రిసైడింగ్ అధికారి**

జ్వరంలో ఎన్నికల విధులకు హాజరైన ఓ ఉపాధ్యాయుడు పోలింగ్ కేంద్రంలో సొమ్మసిల్లి పడిపోయాడు. సరూర్‌నగర్‌లోని జెడ్పీహెచ్ఎస్ లో బయోసైన్స్ పాఠాలు భోదించే ఉపాధ్యాయుడు వెంకటేష్..మూడురోజులుగా జ్వరంతో బాధపడు తున్నాడు.

దీంతో జ్వరంతోనే వెన్నికల విధులకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంగల్‌పల్లిలోని సివిఆర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ వద్ద సొమ్మసిల్లిపడిపోయాడు. వెంటనే ఆయన్ను 108 సిబ్బంది వైద్య సహాయం అందించి మెరుగైన చికిత్స కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# హైదరాబాద్‌లో అదే పరిస్థితి.. దారుణం...



*** పెరగని ఓటింగ్ శాతం *ఆసక్తి చూపని నగర వాసులు**

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో పోలింగ్ పరి స్థితి అంతంత మాత్రమే. ఓటర్లందరు ఊళ్లకు వెళ్లడంతో పోలింగ్ శాతం దారు ణంగా పడిపోయింది. చదువుకున్న వాళ్లు, డబ్బులు ఉన్న వాళ్లు ఎక్కువగా ఉండే హైదరాబాద్‌లో ఓటింగ్ పరిస్థితి దారుణంగా ఉంది. ఓటింగ్ కోసం సెలవు ఇచ్చిన ఫలితంలేదు. చాలా మంది ఓటర్లు గడపదాటేదు. హైదరాబాద్ జనం మాత్రం మారలేదు, ఎప్పటిలాగే నగర వాసులు ఓటు వేసేందుకు కదల్లేదు. గత ఎన్నికల్లో మాదిరిగానే హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం తక్కువ గా అయింది. హైదరాబాద్‌లో ఉదయం 9గంటల పరిశీలిస్తే 5.1శాతం, సాయంత్రం 5గంటలకు 47.14శాతం నమోదు అయింది. అతి తక్కువగా యాకత్‌పురలో 27.87శాతం నమోదు కాగా, అత్యధికంగా కంటోన్మెంట్‌లో 47.14శాతం నమోదు అయింది. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అందూ ఓటు తప్పకుండా వేయాలంటూ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కానీ నగర ఓటర్లు ఆసక్తి చూపించలేదు. చాలా ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలు ఉదయం నుంచి ఖాళీగా కనిపించాయి. మధ్యాహ్నం వరకు 20శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవాలి.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు

**ఐదు నియోజకవర్గాల్లో 49.25శాతం పోలింగ్ నమోదు**
**మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి : నవంబరు 30, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఎన్నికలు గురువారం ప్రశాంతంగ జరిగాయి. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగ 49.25శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 54.62శాతం పోలింగ్ నమోదు జరిగింది. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46.8 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 52.8శాతం మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 42.6శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవక్గంలో 46.2శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 28,19,298మంది ఓటర్లు ఉండగ వీరిలో జిల్లా వ్యాప్తంగ 49.25శాతం మంది ఓటర్లు ఓటు హక్కును విని యోగించుకోవటం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. అయితే కొన్ని చోట్ల కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంలు, మరి కొన్ని చోట్ల వివిప్యాట్లు సాంకేతికంగ పనిచేయక మొరాయించటంతో సమాచారం అందుకున్న ఎన్నికల అధికారులు ఆ తరువాత వెంటనే వాటిని మార్చి ఈవిఎంలను, వివిప్యాట్స్‌ను సమకూర్చి పోలింగ్ జరిగే విధంగ చర్యలు సంబంధిత అధికారులు తీసుకోవటం జరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకుల మధ్య విభేదాలు ఏర్పడి గొడవలు, ఘర్షణలు పడటం, పోలీసుల జోక్యంతో సద్దుమణగటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ పోలింగ్ ఎన్నికలు ప్రశాంతంగ జరిగాయి.



పోలింగ్ కేంద్రంనకు విచ్చేసి క్యూలో నిలబడిన ఓటర్లు

## మూడోసారి అధికారంలోకి రాబోతున్నాం

**తలసాని శ్రీనివాస్‌యాదవ్**



మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్, నవంబర్ 30 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా ప్రజలు నీళ్లు, నిధులు, ఉద్యోగాలు, రైతాంగం వంటి సమస్యలతో గోసపడుతున్న తరుణంలో తొమ్మిదిన్నర సంవత్సరంలో రాష్ట్రంలో కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందుకు నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం యధా విధిగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. గురువారం మారేడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ మహిళా కళాశాలలోని 220 బూత్‌లో సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తలసాని మాట్లా డుతూ తెలంగాణ సమాజం నడుస్తున్న ప్రగతి యధా విధిగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. హైదరాబాద్ మినీ ఇండియాగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అకులరూప హరిక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు ఎసంతోష్ యాదవ్, సాయిప్రసాద్, హన్మంత్ రావ్ యాదవ్, వినోద్, వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న సినీ రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్ నవంబరు 30 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య పండుగలో సాధారణ ఓటర్లతో పాటు సెలబ్రిటీలూ ఓటేసేందుకు పోటెత్తారు. గురువారం ఉద యం నుంచే పోలింగ్ కేంద్రాల వల్ల ఓటర్లతోపాటు ప్రము ఖులు క్యూలో నిలుచుని ఓటేయకుండా ఇంట్లో కూర్చున్న వారు ఓటేసేలా ప్రోత్సహించారు. నటులు ఎన్టీఆర్, అల్లు అర్జున్, జగపతిబాబు, సుమంత్, సంగీత దర్శకుడు కీర వాణి, విజయ్ దేవరకొండ, రవితేజ, నాని, గోపిచంద్, సుధీర్‌బాబు, యాంకర్ సుమ, అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, దగ్గుబాటి రాణా, రామ్ పోలినేని, సాయిధరమ్ తేజ్, బలగం నటి కావ్య, దర్శకులు రాజమౌళి, రాఘ వేంద్రరావు, సుకుమార్ తదితరులు క్యూలోనిలుచుని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్టీఆర్ కుటుంబంతో కలిసి జూబ్లీహిల్స్ లోని ఓబుల్‌రెడ్డి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. సతీమణి లక్ష్మీ ప్రణతి, తల్లి షాలినితో కలిసి ఎన్టీఆర్ వచ్చారు. అల్లు అర్జున్ బిఎస్ఎన్ఎల్‌సెంటర్ పోలింగ్ బూత్ లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. జూబ్లీ హిల్స్ క్లబ్‌లో సుమంత్ ఓటు వేశారు.

మాదాపూర్‌లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కళాశాల పోలింగ్ బూత్‌లో జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్‌రోస్ ఓటువేశారు. సతీమణితో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. నగర ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోవాలని ఈ సంద ర్భంగా ఆయన కోరారు. అలాగే నియోజకవర్గాల బిఆర్ఎస్ అభ్య ర్థులు గురువారం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బర్కత్‌పుర, లింగంపల్లిలోని దీక్షా మోడల్ స్కూల్‌లో ఓటుహక్కు వినియోగించుకు న్నారు.

యాఖత్‌పురా నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి దంపతులు ఓటును వినియోగించుకోగా అంబర్ పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కుత్బుల్లాపూర్ లో కెపి వివేకాంద్, సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్ తది తరులు ఓటు వినియోగించుకున్నారు.

## ఆక్సిజన్ సిలిండర్‌తో పోలింగ్ కేంద్రానికి...

యువత, మహిళలతో పాటు వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారు. గచ్చిబౌలికి చెందిన 75 ఏళ్ల శేషయ్య తీవ్రమైన లివర్ సిరోసిస్‌తో బాధపడుతు న్నారు. ఆక్సిజన్ సిలిండర్‌తో ఆయన పోలింగ్ కేంద్రానికి వచ్చారు. గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని పోలింగ్ కేంద్రంలో శేషయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం పౌరుడిగా తన బాధ్యతని చెప్పారు. 1966 నుంచి తాను మిస్ అవ్వకుండా ఓటువేస్తున్నానని తెలిపారు. మరో వైపు ముషీరాబాద్ గాంధీనగర్‌లోని ఎస్బీఐ కాలనీకి చెందిన అస్తమా రోగి లక్ష్మీశ్యాంసుందర్ ఓటుహక్కు వినియోగించు కున్నారు.

ఘంటసాల గ్రౌండ్‌లోని 83వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఆమె ఓటు వేశారు. విద్యానగరంలోని హిందీ మహా విద్యాలయంలో ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య ఓటుహక్కు వినియోగించుకు న్నారు. 99ఏళ్ల వయసులో ఆయన పోలింగ్ కేంద్రా నికి వచ్చి ఓటువేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు.





హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూర్‌శెట్టి, నగర మేయర్ విజయలక్ష్మి







ఓటు హక్కు వినియోగించుకున్న సినీ నటులు అల్లు అర్జున్, మహేష్, నమ్రత, ఉపాసన, చరణ్, రవితేజ



ఓటు హక్కు వినియోగించుకున్న నాగార్జున, అమల, నాగచైతన్య



విజయశాంతి



విజయ్ దేవరకొండ



కుటుంబంతో కలిసి ఓటు వేసిన ఎన్టీఆర్



సినీ నటుడు రామ్



ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు



నటుడు నాని



ఓటు వేసిన చుక్కా రామయ్య



ఆక్సిజన్ సిలిండర్‌తో వచ్చిన శేషయ్య

## ఓటు వేసిన వయోవృద్ధులు

**చిక్కడపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త:** ఒక పక్క హైదరాబాద్ నగర ఓటర్లు ఓటు వేయడానికి అంతగా ఆసక్తి చూపకపోయినా 90 సంవత్సరా లకుపైబడిన వారు మాత్రం శరీరం సహకరించకపోయినా కూడా సుదూర ప్రాంతాల నుంచి పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఎన్‌జిఆర్ఐలో ఉన్నతాధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన బద్రీనారాయణాచార్యులు(97) కుటుంబ సభ్యుల సహకారంతో వీల్‌చైర్‌లో వచ్చి ఓటు వెసి వెళ్ళడం కనిపించింది. అదే విధంగా కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో డీబీఆర్ మిల్స్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన కృష్ణమాచారి(89) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ విధంగా వృద్ధులు సైతం ఓటింగ్‌లో పాల్గొంటుంటే నగర ప్రజలు కూడా పోలింగ్‌లో పాల్గొనకుండా ఇంటికే పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది.

## వైద్య ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ బహుమతులు ప్రదానం

**నాంపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త :** నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినే షన్స్ మెడికల్ సైన్సెస్ అనుసంధానమైన అసోసియేషన్ ఆఫ్ నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేటెడ్ ఇనిస్టిట్యూషన్ ఆధ్వర్యంలో డిసెంబరు2న టీచర్స్‌డే వేడుకలను నిర్వహించనున్నట్లు, ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్‌బిసి కోర్సులు నిర్వహిస్తున్న హాస్పిటల్స్‌లోని 54మంది ప్రముఖ వైద్య ఉపాధ్యాయులను ఎంపికచేసి ఎన్‌బిఇ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. మిను బాజ్జాయ్, మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ డైరెక్టర్ డా. శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా. బాలరాజు, కార్యదర్శి డా. సురేష్‌కుమార్ మీడియా సమావేశంలో తెలి పారు. సోమాజిగూడలోని ప్రముఖ హోటల్‌లో ఉదయం 9 నుండి 3 వరకు జరుగుతుందని, ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో ఎన్‌బిఎఐ జాతీయాధ్యక్షుడు డా. అలెగ్జాండర్ థామస్, ఉపాధ్యక్షుడు డా. మల్లికార్జున్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డా.లింగయ్య, ఉపాధ్యక్షుడు డా. తిరుమలప్రసాద్, డా. ఖుబ్ చాంద్ పాల్గొంటారని వంద పడకలుండి ఈకోర్సులు నిర్వహించాలనుకున్న హాస్పిటల్ యాజమాన్యం ఈ కార్యక్రమానికి హాజరు కావచ్చని డా. బాల రాజు, డా. సురేష్‌కుమార్, డా.హరికుమార్ తెలిపారు. డిఎన్‌బి కోర్సుల వైద్యవిద్యార్థులకు మెరుగైన టీచింగ్ ప్రోగ్రాము అభివృద్ధి, అత్యంత వైద్యసాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయడానికి, అంతేకాక వైద్యవిద్యార్థుల ప్రమాణాలను, పరిజ్ఞానాన్ని అంతర్జాతీయస్థాయికి చేరేవిధంగా వారి సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని పెంచడానికి వినూత్న ఆలోచనలు, పరిశోధనలు

## జిల్లాలో ప్రశాంతంగా శాసన సభ ఎన్నికలు

**సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 30, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గురువారం శాసన సభ ఎన్నికలు 5 నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ 10 గంటల తరువాత ఊపందుకుంది. జిల్లా వ్యాప్తంగా 13లక్షల 93వేల 711 మంది ఓటర్ల కొరకు ఏర్పాటు చేసిన 1609 పోలింగ్ కేంద్రాలలో 73.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సంగారెడ్డి అసెంబ్లి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సంగారెడ్డిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. సదాశివపేటలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులిమామిడి రాజు, బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌లు తమ ఓటును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు తీసుకున్న చర్యలు ఫలించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్‌రేట్ కార్యాలయం, ఎలక్షన్ కంట్రోల్ రూంల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులు ఎన్నికల పోలింగ్‌ను పర్యవేక్షించారు.

## చేవెళ్ల నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

**చేవెళ్ళ, నవంబర్ 30, ప్రభాతవార్త** చేవెళ్ళ నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.చేవెళ్ల నియోజకవర్గంలో 75 శాతం పోలింగ్ నమోదైంది.చేవెళ్ళలలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 11 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగిన పోలింగ్ మద్యాహ్నం తరువాత పోలింగ్ క్రమంగా పెరిగింది.సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. 5 గంటలకు పోలింగ్ స్టేషన్‌లకు పోలీసులు తాళాలు వెసి ఈవిఎంలను సీజ్ చేశారు.సీజ్ చేసిన ఈవిఎంలను పోలీసుల భద్రతతో హిమాయత్ సాగర్‌లోని లార్డ్స్ కాలేజీకి తరలించారు. చేవెళ్ళ ఆసేంబ్లీకి జరిగిన ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహ ఓటింగ్ ముగిసింది. చేవెళ్ల నియోజకవర్గంలో ఎసిపి ప్రశాంత్‌రెడ్డి, సిఐ లక్ష్మీరెడ్డి అద్వర్యంలో బారీగా పోలీసు బలగాలతో బందోబస్తు చేశారు. పోలీంగ్ స్టేషన్ను వంద మీటర్‌ల దూరంలో ఉండే విధంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు.చేవెళ్ల నియోజకవర్గంలో 298 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## వెల్దుర్తి మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**వెల్దుర్తి, నవంబర్30 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలో గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సమయానికి చేరుకొని వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా కొందరి ఓటర్ల పేర్లు రాకపోవడంతో యువకులు ఇబ్బందులు పడ్డారు. అలాగే 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులను వీల్ చైర్‌ల ద్వారా విద్యార్థులు పోలింగ్ కేంద్రంలోకి తీసుకొచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా అదనపు ఎస్పీ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ పోలింగ్ కేంద్రాలన పరిశీలించారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే మురళీ యాదవ్‌లు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. సాయంత్రం 5 గంటలకు ముగియాల్సిన పోలింగ్ వెల్దుర్తిలోని 35వ బూత్‌లో సాయంత్రం 5 గంటలు దాటినప్పటికీ పురుషులు బారు తీరడంతో సుమారు 40 నిమిషాల వరకు సమయం పట్టింది. మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వెల్దుర్తి మండలంలో 87 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్న కలెక్టర్

## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలన

**మెదక్ రూరల్, నవంబర్30 ప్రభాతవార్త:**

సాధారణ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా చూడడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా కేంద్రంలో వెబ్ కాస్టింగ్ మానిటర్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని పోలింగ్ బూత్‌ల నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా అధికారులతో కలిసి పరిశీలిస్తూ అవసరమై చోట్ల పోలింగ్ సరళి గురించి అక్కడ అందుబాటులో ఉన్న పోలింగ్ సిబ్బంది పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులకు, వికలాంగులకు సరైన ఏర్పాట్లు సరైన ఏర్పాట్లు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏవైనా సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో బూత్‌లను పోలీసు నిఘా, బందోబస్తు చర్యలు గురించి పోలీసు హెడ్‌క్వార్టర్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ అక్కడ ఉన్న పోలింగ్ సిబ్బందికి అనుసంధానం చేశారు. ఉదయం 7 గంటల నుండే పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఓటర్లను, ఎన్నికల సరళి గురించి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి అంబదాస్ రాజేశ్వర్‌ను తెలుసుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ రాజర్షిషా**

సాధారణ ఎన్నికల్లో భాగంగా హవేళిఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 211లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యూలైన్‌లో నిల్చొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**మెదక్ రూరల్‌లో ఎస్పీ**



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ రూరల్, నవంబర్30 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను, క్యూ లైన్లను పరిశీలించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌లో నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు చేస్తూ వెంట వెంటనే కంట్రోల్ రూమ్ నుండి సూచనలు జారీ చేశారు. మెదక్ పట్టణంలోని బాలికల కళాశాలల, మండల పరిధిలోని పాతూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సందర్శించి పోలీసు సిబ్బందికి భద్రత దృష్ట్యా పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్తులోని పోలీసులకు మార్గదర్శకాలు చేస్తూ జిల్లా వ్యాప్తంగా పలు పోలింగ్ స్టేషన్లను, పోలింగ్ సరళి గురించి సూచనలు చేశారు.

## సంకీర్ణ ఫలితాలు వస్తే బిఆర్ఎస్‌తో కలిసి పనిచేయం

**-కౌశిక్‌రెడ్డి మాటలకు కెసిఆరే కారణం**
**-బిజెపికి 30 సీట్ల వరకు వస్తాయి**
**-గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్**

**గజ్వేల్, నవంబర్ 30 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు రాష్ట్రంలో ప్రజలంతా వ్యతిరేకంగా తీర్పును ఇవ్వబోతున్నారని గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలుపు తథ్యమన్నారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు రాత్రింబవళ్ళు కష్టపడి నా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్‌లో 2021లో మద్యానికి, డబ్బులకు తట్టుకొని ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా అక్కడి ప్రజలు గెలిపించారని, అదే తీరుగా ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారన్నారు. నీవులేని హుజూరాబాద్ మేము చూడలేమని అక్కడి ప్రజలు ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపికి 25 నుండి 30 సీట్లు వస్తాయని, సంకీర్ణం ప్రభుత్వం వస్తే బిఆర్ఎస్‌తో కలిసి పనిచేయమని కరాఖండిగా చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అండదండలు ఉంటేనే శ్రీరామరక్ష అని, ఏదిఏమైనా అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలు మాత్రమే అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, పేర్ల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు శంకర్, పూల సత్యనారాయణ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

# ఓటెత్తిన ఉత్తేజం

**-మెదక్, సంగారెడ్డిలలో భారీగా తరలి వచ్చిన ఓటర్లు**
**-చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం**
**-భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**
**-చాలా చోట్ల రాత్రి 8 గంటల వరకు కొనసాగిన పోలింగ్**
**-మెదక్.., సంగారెడ్డిలో 73.83 పోలింగ్ శాతం**
**-రాష్ట్రంలోనే అత్యధికంగా మెదక్‌లో పోలింగ్ నమోదు**

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్30 ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు రెట్టింపు ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకొని భారీ పోలింగ్ శాతాన్ని నమోదు చేశారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో గతంలో కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. చలి తీవ్రత ఉన్నప్పటికీ ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్న చిన్న ఈవీఎం మొరాయింపుల లాంటి సంఘటనలు మినహా రెండు జిల్లాల్లోనూ పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ సమయం 5 గంటల వరకు దాదాపు అన్ని అనియోజకవర్గాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రెండు జిల్లాల్లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటల నుంచి గంట గంటకు పోలింగ్ సరళి పెరుగుతూనే వచ్చింది. అధికారులు, వివిధ ప్రజా సంఘాలు ఓటు హక్కు విలువను తెలియజేస్తూ ప్రజల్లో చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి.

**పోలింగ్ కొనసాగింది ఇలా...**

చలి తీవ్రత ఉన్నప్పటికీ ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం 5 గంటల వరకు దాదాపు అన్ని అనియోజకవర్గాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మెదక్ నియోజకవర్గంలో... శాతం, నర్సాపూర్ నియోజకవర్గంలో... శాతం, సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి నియోజకవర్గంలో 70.01 శాతం, పటాన్‌చెరు నియోజకవర్గంలో 69.72 శాతం, అందోల్ నియోజకవర్గంలో 76.12 శాతం, నారాయణఖేడ్ నియోజకవర్గంలో 75.34 శాతం, జహీరాబాద్ నియోజకవర్గంలో 79.84 శాతంగా ఓటింగ్ శాతం నమోదైంది.

**భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు...**



ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

మెదక్ జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను, క్యూ లైన్లను పరిశీలించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌లో నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు చేస్తూ వెంట వెంటనే కంట్రోల్ రూమ్ నుండి సూచనలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన బందోబస్తులోని పోలీసు అధికారులకు మార్గదర్శకాలు చేస్తూ జిల్లా వ్యాప్తంగా పలు పోలింగ్ స్టేషన్లను, పోలింగ్ సరళి గురించి సూచనలు చేశారు. ఇంకా పూర్తి ఓటింగ్ శాతం తెలియాల్సి ఉంది.



ఓటు వేసినట్లు చూపుతున్న వృద్ధులు

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు, ప్రజలు









ఓటుహక్కును వినియోగించుకుని సిరా చుక్కలను చూపుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేదర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**మెదక్ రూరల్, నవంబర్30 ప్రభాతవార్త:**

సాధారణ ఎన్నికల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా రెండు నియోజకవర్గాల్లో ప్రముఖులు తమ తమ పోలింగ్ బూత్‌లలో రాజ్యాంగ బద్ధంగా తమకు లభించిన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా హవేళిఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 211లో క్యూలైన్‌లో నిల్చొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో భారాస అభ్యర్థి పద్మ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. భాజపా అభ్యర్థి పంజా విజయ్ మండల కేంద్రమైన నిజాంపేటలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ మండలంలోని మాచవరం గ్రామంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ మెదక్ పట్టణంలోని బాయ్స్ జూనియర్ కళాశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్తి మైనంపల్లి రోహిత్‌రావు తన సతీమణి శివానితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే హవేళిఘనపూర్ మండలం కూచన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డిలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే భారతీయ యువజన చైతన్య పార్టీ అభ్యర్థి రోహిత్ కుమార్ స్థానిక బాలికల కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**దుబ్బాకలో..**

**దుబ్బాక, నవంబర్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజలు ప్రశాంత వాతవరణంలో తమ ఓటు హక్కు వినియో గించుకోవడం జరిగింది. దుబ్బాక మండల పరిధిలోని పోతారం గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని బోప్పాపూర్ గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు, తోగుటా మండలంలోని తుక్కపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లతో పాటుగా అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సుజాత, సోలిపేట సతీష్ రెడ్డిలు, పిఎసిఎస్ శేర్ల కైలాశం, ఎంపిపి కొత్త పుష్పలత, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత, జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చింతల జ్యోతి, రాష్ట్ర ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నరు.

**కంగ్టి మండలకేంద్రంలో..**

**కంగ్టి, నవంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం శాసన సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని చౌకన్‌పల్లి గ్రామం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి జనవాడే సంగప్ప తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**జోగిపేటలో..**

**జోగిపేట, నవంబర్30, ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడాకూడా ఎలాంటి ఇబ్బందులు లేకండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది. నియోజకవర్గంలో 9మండలాలుండగా 2,49,248మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 313 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, ఓటర్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ కొంత మందకోడిగా సాగింది. పదకొండు గంటల తరువాత ఓటుహక్కు వినియోగం చుకోవడానికి ఓటర్లు ఎక్కవగా తరలించారు. దీంతో మధ్యాహ్నానికి సుమారుగా 46శాతానికి పోలింగ్ అయింది. మధ్యాహ్నం తరువాత ఓటింగ్ మరింతగా పెరిగింది. సాయంత్రానికల్లా ఓటింగ్ 76.12శాతంకు చేరుకుంది. జోగిపేటలోని వ్యవసాయ మార్కెట్ కమిటిలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజ నర్సింహ కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి బాబూమోహన్‌కూడా జోగిపేటలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ వట్‌పల్లి మండలం పోతులబోగుడలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. బిఎస్పీ అభ్యర్థి ముప్పారం ప్రకాశ్ అందోలు మండలం డాకూరులో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం**

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, ప్రజలు కాంగ్రెస్‌వైపు ఉన్నారని, మెజార్టీ స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరితో ప్రజలు విసిగపోయి ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

**బిఆర్ఎస్‌దే మరోసారి అధికారం: చంటి క్రాంతికిరన్**

అందోలులో బిఆర్ఎస్ గెలుపు తథ్యమని, అట్లాగే రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని అందోలు బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ అన్నారు.

**చిన్నకోడూరులో...**











ఓటుహక్కును వినియోగించుకుని సిరా చుక్కలను చూపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ, బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం దంపతులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు దంపతులు,వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు వృద్దురాలిని తీసుకొస్తున్న దృశ్యం




పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**చిన్నకోడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త**

చిన్నకోడూరు మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గోనెపల్లిలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. చంద్లాపూర్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.గ్రామాల్లో వృద్దులు, వికలాంగులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా గంగాపూర్‌లో రెండు గంటల పాటు ఈవీఎంలు మోరాయించడంతో పోలింగ్ అలస్యంగా జరిగింది. కాగా మంత్రి హరీష్‌రావు మండల పరిధిలోని పెద్దకోడూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో పర్యటించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.












ఓటు హక్కు వినియోగించుకొని సిరా చుక్కను చూపుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, (ఓటు హక్కును వినియోగించుకున్న 104 సంవత్సరాల వృద్దురాలు), భారతీయ యువజన చైతన్య పార్టీ అభ్యర్థి రోహిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ